గౌరవనీయ న్యాయమూర్తి సి.వి.నాగార్జున రెడ్డి

సివిల్ రివిజన్ పిటిషన్ నెంబరు.50/2015

తేది:30-01-2015

మధ్య:

శ్రీ వి. విద్యాసాగర్ రెడ్డి... పిటిషనర్

మరియు

శ్రీ పి. గోవర్ధన్ రెడ్డి మరియు ఇంకొకరు ... ప్రతివాదులు

పిటిషనర్ తరపు న్యాయవాది: శ్రీ కె. శ్రీనివాస్

ప్రతివాదుల తరపు న్యాయవాది:----

న్యాయస్థానము ఈ క్రింది ఉత్తర్వును వెలువరించినది: -

ఉత్తర్వు:

ఓ.ఎస్.నెం.2114/2010లోని ఐ.ఎ.నెం.925/2014 లో పిటిషనుదారు/1వ ప్రతివాది తన తరపున సాక్ష్యం పున: ప్రారంభం కోసం దాఖలు చేసిన సదరు ఐ.ఎ.ను రంగారెడ్డి జిల్లా ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి కొట్టి వేసినందున తేదీ.26/09/2014 నాటి ఉత్తర్వు నుండి ఈ సివిల్ రివిజన్ పిటిషన్ ఉత్పన్నమైనది.

పిటిషనర్ దారు తరుపున న్యాయవాది శ్రీ కె.శ్రీనివాస్ గారి వాదనను వినినాము మరియు ,

రికార్డును పరిశీలించమైనది

విక్రయ ఒప్పందం క్రింద డబ్బును తిరిగి పొందటానికి పైన పేర్కొన్న వ్యాజ్యాన్ని 1వ ప్రతివాది దాఖలు చేసారు.1వ ప్రతివాది తరపున సాక్ష్యాన్ని పూర్తి చేసిన తర్వాత, పిటిషనరు తరుపున సాక్ష్యం కోసం కేసును పోస్ట్ చేయడమయినది.వరుసగా మూడు విచారణ తేదీలలో పిటిషన్ దారు గైర్హాజరు అయినందున, అతని తరుపున సాక్ష్యాన్ని ముగించడమయింది, 2వ ముద్దాయి అయిన 2వ ప్రతివాది సాక్ష్యం నిమిత్తం కేసు వాయిదా వేయడమైనది.ఈ దశలో, డి.డబ్ల్యు-1 గా తనని తాను పరీక్షించే నిమిత్తం తన తరపున సాక్ష్యాన్ని తిరిగి ప్రారంభించడానికి ఐ.ఎ.నెంబరు.925/2014 ను పిటిషనుదారు దాఖలు చేసారు.ఈ సివిల్ రివిజన్ పిటిషనులో ప్రశ్నించిన ఈ దరఖాస్తును ఉత్తర్వు ద్వారా కొట్టివేయడమైనది.

26/09/2014 తేది గల ఉత్తర్వును పరిశీలిస్తే, మూడు వాయిదాలలో గైరుహాజరు అయినందున దిగువ కోర్టు పిటిషనరుదారు తరపున సాక్ష్యాన్ని ముగించింది.తన వ్యాజ్యాన్ని కొనసాగించడంలో తన వైపు శ్రద్ధ లోపించినట్లుగా, పిటిషనుదారు ప్రవర్తన తెలియచేస్తున్నది.తన సాక్ష్యాన్ని పున:ప్రారంభించడం కోసం తన ద్వారా దాఖలు చేసిన ఐ.ఎ.నెంబరు.925/2014 ను దిగువ కోర్టు సరిగ్గా కొట్టివేసింది.విచారణలో, సాక్ష్యాల ముగింపు తర్వాత వాదనల నిమిత్తం దావా రానున్నదని తెలియవచ్చింది.ఈ దశలో, దిగువ కోర్టు ఆదేశంలో నేను జోక్యం చేసుకోవడానికి సుముఖంగా లేను.

అందువల్ల సివిల్ రివిజన్ పిటిషన్ కొట్టివేయబడమైనది

సివిల్ రివిజన్ పిటిషన్ను కొట్టివేసిన తర్వాత, కొనసాగింపుగా, సివిల్ రివిజన్ పిటిషన్ నెం.56/2015 నిష్ఫలమైనదని కొట్టివేయడమైనది

------న్యాయమూర్తి సి.వి.నాగార్జున రెడ్డి

తేది.30-01-2015.

విజిబి